క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : మండలంలోని వేపలసింగారం విద్యుత్ సబ్ స్టేషన్‌లో గురువారం మరమ్మతులు చేపడుతున్నందున వేపలసింగారం, మగ్దూంనగర్, ఎర్రగట్టు గ్రామాల పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కబడ్డీ పోటీలో 'కేఆర్‌ఆర్' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కోదాడరూరల్ : నల్గొండ జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన అంతర్ జిల్లా కళాశాలల కబడ్డీ పోటీల్లో పట్టణంలోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి బహుమతి సాధించారు. బుధవారం కళాశాలలో విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ హదసరాణి అభినందించారు. పీడీ పి.ఫ్రాన్సిస్, అధ్యాపకులు ఎస్‌ఎం.రఫి, కోచ్ నరసింహారావు పాల్గొన్నారు.

నాటక పోటీల్లో వీరమణికి ప్రథమ బహుమతి



బహుమతి అందుకుంటున్న వీరమణి

మేళ్లచెరువు : ఏపీలోని అనంతపురంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి నాటక పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సాధా వీరమణి ప్రతిభ కనబరిచి బుధవారం ప్రథమ బహుమతి అందుకుంది. చింతామణి నాటక పోటీలో తన కు బహుమతి ప్రదానం చేసినట్లు ఆమె తెలిపారు.

విధుల్లోకి జీపీఓలు

నడిగూడెం : మండలంలోని ఏడు రెవెన్యూ గ్రామాల్లో జీపీఓలు బుధవారం విధుల్లో చేరినట్లు తహసీల్దార్ బూసిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. కరివిరాల, కాగితరామచంద్రాపురం గ్రామాలకు నర్సింహారావు, సిరిపురం గ్రామాలకు ఇమామ్ అలీ, బృందావనపురం గ్రామానికి కస్తాల నాగరాజు, నడిగూడెంకు చింతమళ్ల కోటయ్య, రత్నవరంనకు నూకపంగు వీరస్వామి, రామాపురం గ్రామానికి అమరారపు నాగేశ్వరరావు, వల్లాపురం గ్రామానికి గందమళ్ల శోభన్‌బాబు బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

వసతి గృహాల్లో మెనూ పాటించాలి

మునగాల : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రభుత్వం ప్రకటించిన మెనూ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని తహసీల్దార్ సరిత సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, ఎంపీఓ నరేష్, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్, వసతిగృహం వార్డెన్ షేక్ సలీమ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని ఐడియల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు అండర్-17 విభాగంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల రమణకుమార్ తెలిపారు. బుధవారం హుజూర్‌నగర్‌లో జరిగిన డివిజన్ స్థాయి క్రీడా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు కె.రోహిణి, కీర్తన, ఎం.కీర్తిక ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

వీరనారి చాకలి ఐలమ్మకు నివాళి

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు.. ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడరూరల్ : కోదాడలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



మునగాల : రేపాలలో నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



గరిడేపల్లి : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చిలుకూరు : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



నేరేడుచర్లలో..



నడిగూడెంలో..



హుజూర్‌నగర్ : ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ల్యాండ్రీ వర్కర్స్ యూనియన్ నాయకులు



హుజూర్‌నగర్ : వేపలసింగారంలో..



హుజూర్‌నగర్ : చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు

రెడ్డి అన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలి

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల రెడ్డి అన్నదాన సత్రం అభివృద్ధికి తెలుగు రాష్ట్రాలకు చెందిన రెడ్డి కులస్తులు సహకరించాలని సత్రం కమిటీ అధ్యక్షుడు సాముల వెంకటేశ్వరరెడ్డి కోరారు. బుధవారం సత్రంలో నూతనంగా చేపట్టే ప్లాట్ ఫామ్ నిర్మాణం, తదితర అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సత్రం కమిటీ సభ్యులు నాగిరెడ్డి, సొదారెడ్డి, ప్రసాదరెడ్డి, కృష్ణారెడ్డి, గురువారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

హుజూర్‌నగర్ : ఎస్‌జీఎఫ్ నియోజకవర్గ స్థాయి క్రీడలు బుధవారం హుజూర్‌నగర్ క్యాంప్ హైస్కూల్‌లో ప్రారంభమయ్యాయి. పోటీల ను ఎంఈఓ సైదానాయక్, సీహెచ్‌ఎం బీరెల్లి శ్రీని వాస్ రెడ్డి, జీహెచ్‌ఎం పెనుగొండ శ్రీనివాస్ ప్రారంభించారు. 14 నుంచి 17 ఏళ్లలోపు బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో పోటీలు ముగిశాయి. ఎంపికైన వారు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని పీఈటీలు తెలిపారు.

ఆరోగ్య ఉప కేంద్రానికి స్థలం కేటాయింపుపై రగడ !

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై బుధవారం జరిగిన గ్రామ సభలో వాడివేడి చర్చ జరిగింది. స్థలం కేటాయింపునకు గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం కోసం తహసీల్దార్ మంగారాథోడ్ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక అధికారి జయచంద్ర అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని మసీదు సమీపంలో గల సర్వే నంబర్ 318లో రెండు గుంటల స్థలం సబ్ సెంటర్ నిర్మాణానికి అనుకూలంగా ఉందని, మండల ఆర్ఐ, సర్వేయర్లు ఇచ్చిన నివేదిక ప్రకారం తీర్మానం చేయాల్సిందిగా అధికారులు సూచించారు. కానీ ఒక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఇరుకుగా ఉన్నందున ఆ స్థలంలో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించాలని, సబ్‌సెంటర్‌కు మరొక స్థలం పరిశీలించాలని అన్నారు. అధికారులు సూచించిన స్థలంలోనే సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని మరో వర్గం వారు అన్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగి ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువర్గాలను సముదాయించి పంచాయతీ కార్యాలయం నుంచి బయటకు పంపించారు. దీంతో అధికారులు గ్రామ సభను వాయిదా వేశారు.

రైస్ మిల్లర్ అప్పారావు మృతి

- డైమండ్ నేత్ర నిధికి నేత్రాలు దానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గెల్లి అర్చన మామ, రైస్ మిల్లర్, వ్యాపార వేత్త గెల్లి అప్పారావు బుధవారం అకస్మికంగా మృతి చెందారు. ఉదయం తన ఇంట్లో అస్వస్థకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స చేసినా ఫలితం లేకపోయింది. కుమారుడు గెల్లి రవి.. అప్పారావు నేత్రాలను దానం చేశారు. మిర్యాలగూడకు చెందిన డైమండ్ నేత్ర నిధి డాక్టర్ రమేష్ వచ్చి నేత్రాలను సేకరించారు. అప్పారావు మృతదేహాన్ని కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, బీఆర్‌ఎస్ పార్టీల, ప్రజా సంఘాల నాయకులతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు, ప్రజలు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

'సనా'లో ఓరియంటేషన్ డే



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని సనా ఇంజినీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డేను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ విద్యలోకి నూతనంగా ప్రవేశిస్తున్న విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు నవమన్, కృష్ణారావు,ప్రిన్సిపాల్ నాగప్రసాద్, హెచ్‌ఓడీ నాగేందర్, వైస్ ప్రిన్సిపాల్ అప్మి, అధ్యాపకులు ఉన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

నడిగూడెం : వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల విద్యాధికారి బాజా ఉపేందర్ అన్నారు. బుధవారం తెల్లబల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ పద్మావతి, రీసోర్సు పర్సన్లు వై.వెంకన్న, సురేష్, వెంకటేశ్వర్లు, కోటయ్య, నర్సయ్య, ఉపాధ్యాయులు బుర్రి శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

మునగాల : స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని భారత వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మునగాల మండలంలోని కలకోవలో నిర్వహించిన సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంపై త్వరలో ఉద్యమం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గొగుల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరు ఈదయ్యబాబు, మునగాల మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గోపిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అరూరి బాబు, బండారు నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమించాలి

హుజూర్‌నగర్ : తెలంగాణ సాయిధ పోరాట యోధుల ప్రాణ త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని నాయకులు ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హుజూర్‌నగర్‌లో ఈనెల 14న ర్యాలీ, అమరులకు నివాళులు అర్పిస్తామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు కృష్ణ, వెంకన్న, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, రమేష్, జడ శ్రీనివాస్, ఉమ, సైదులు, స్టాలిన్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు తుది జాబితా ప్రదర్శన

మునగాల : మండలంలోని 13 ఎంపీటీసీ, ఒక జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్లు, తుది ఓటరు జాబితాను బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, సిబ్బంది విడుదల చేశారు. మండల పంచాయతీ అధికారి నరేష్, పంచాయతీరాజ్ ఏఈ వసంత, ఉపాధి ఏపీఓ శైలజ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల ఓటరు తుది జాబితాను బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి విడుదల చేశారు. ఎంపీడీఓ కార్యాలయ, సిబ్బంది ఉన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం

- డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి



హుజూర్‌నగర్ : మైనార్టీ బాలికల కళాశాలలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

హుజూర్‌నగర్ : విద్యార్థులు సమస్యలను, ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధ్యమని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల కళాశాలలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ మంచి ఆశయం, లక్ష్యం ఉండాలన్నారు. ప్రావీణ్యం ఉన్న అంశంపై సాధన చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సీఐ చరమంద రాజు, ఎస్ఐ మోహన్‌బాబు, ప్రిన్సిపాల్ రెహానాబేగం, ఉపాధ్యాయులు కళ్యాణి, స్వప్న, పుష్ప, నస్రీన్, దివ్య, పావని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

నడిగూడెం : చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎవరైన వేధింపులకు గురి చేస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. స్థానిక ఎస్ఐ అజయ్‌కుమార్, షీటీం ఎస్ఐ మల్లేశం, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

- కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

అనంతగిరి : భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం పౌతి, పెండింగ్ మ్యుటేషన్, మిస్సింగ్ సర్వే నంబర్, విస్తీర్ణ సవరణ వంటి దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం జీఓ విడుదల చేసిన వెంటనే సాదబైనామాలు పూర్తి చేసే దిశగా కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ కే.హిమబిందు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఆర్ఐ వెంకటనగేష్, తదితరులు ఉన్నారు.

యూరియా కోసం రైతుల పడిగాపులు



గరిడేపల్లిలో పీఏసీఎస్ కార్యాలయం వద్ద యూరియా కోసం ఎగబడుతున్న రైతులు



మేళ్లచెరువులో పీఏసీఎస్ వద్ద యూరియా కోసం క్యూలైన్‌లో బారులుదీరిన రైతులు

గరిడేపల్లి : యూరియా కోసం రైతులు తెల్లవారుజామున నుంచే పీఏసీఎస్ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. గరిడేపల్లి పీఏసీఎస్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయమే క్యూ లైన్ కట్టారు. పట్టాదారు పాసుపుస్తకాలు, జిరాక్స్ పత్రాలతో కూడిన కవర్లు క్యూలో పెట్టి ఎదురుచూశారు. వ్యవసాయ అధికారులు.. పోలీసుల సహకారంతో రైతులకు టోకెన్లు అందజేసి రైతులకు 200 బస్తాలను అందించినట్లు తెలిపారు.

యూరియా పంపిణీని పరిశీలించిన తహసీల్దార్

మండల కేంద్రంలో యూరియా పంపిణీ ప్రక్రియను తహసీల్దార్ కవిత బుధవారం పరిశీలించారు. మండలంలోని సర్వారం ప్రాథమిక సహకార సంఘంలో యూరియా నిల్వలు ఉన్న గోదామును ఆమె పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా యూరియా సరఫరా చేయాలని సహకార సంఘం అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ఎస్ఐ చలికంటి నరేష్, ఆర్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం నిరీక్షణ

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని పీఏసీఎస్ వద్ద రైతులు బుధవారం యూరియా కోసం క్యూలైన్‌లో బారులుదీరారు. తెల్లవారుజాము నుంచే గంటల తరబడి క్యూలైన్‌లో నిరీక్షించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మునగాల : ప్రస్తుత విద్యా సంవత్సరానికి మండలం నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు బూర సైదయ్య గౌడ్ (పీజీటీ, టీజీఎంఎస్, మునగాల), వక్కంతుల భరత్‌బాబు (ఎస్‌జీటీ, యూపీఎస్, జగన్నాథపురం), రెణబోతు నర్సిరెడ్డి (ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, బరాఖత్ గూడెం)లను బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి



కోదాడరూరల్ : కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

హుజూర్‌నగర్ : న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న దుండగులపై పోలీసులు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఖమ్మం, ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ల సభ్యులు ఎండీ జహీర్, ఇజ్జగిరి మనోజ్‌లపై దుండగులు భౌతిక దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు తమ విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు మాధవరెడ్డి, ఎస్.సత్యనారాయణ, వీజీకేమూర్తి, జి.నవీన్, కె.నరసింహారావు, వి.అంజయ్య, శంకర్, శ్రీను, నాగరాజు, పి.శ్రీనివాసరావు, సీహెచ్.రమేష్, వి.యాదగిరి, సీహెచ్.వెంకటేశ్వర్లు, పి.సాయిరాం, పి.గురుమూర్తి, రామలక్ష్మారెడ్డి, రమణారెడ్డి, జె.సత్యనారాయణ, రామారావు, అడవిరాముడు, కె.సురేష్, పి.చంద్రయ్య పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

కోదాడరూరల్ : న్యాయవాదులపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం, మేడ్చల్, ఆదిలాబాద్‌లో న్యాయవాదులపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం కోదాడలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం చట్టాన్ని రూపొందించాలని కోరారు. బార్ అసోసియేషన్ నాయకులు ఉయ్యాల నర్సయ్య, రామిశెట్టి రామకృష్ణ, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, నయీం, ఎస్ఆర్‌కె మూర్తి, పాలేటి నాగేశ్వరరావు, రంగారావు, రాంరెడ్డి, రాజారాం ఉన్నారు.



కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కె.వెంకటరెడ్డి, జీహెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్ మేళ్లచెరువు

ఉత్తమ సేవలకు గుర్తింపు

సూర్యాపేట కలెక్టరేట్‌లో బుధవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అవార్డులు అందజేశారు.



వెంకటరంగకృష్ణ, జీహెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్ శాంతినగర్



ఎం.జానకిరాములు, ఎస్‌ఏ, తెలుగు, జెడ్పీహెచ్‌ఎస్ కోదాడ



ఎ.వీరారెడ్డి, ఎస్‌ఏ సోషల్, జెడ్పీహెచ్‌ఎస్ పాలవరం




బయ్యారపు శ్రీదేవి, ఎస్‌ఏ ఇంగ్లిష్, జీహెచ్‌ఎస్, హుజూర్‌నగర్



బుడిగ వీరబాబు, టీజీఎం ఎస్ మఠంపల్లి



రాజుల లక్ష్మీనారాయణ, పీజీటీ, టీజీఎంఎస్ మఠంపల్లి



బూర సైదయ్యగౌడ్, పీజీటీ, టీజీఎంఎస్ మునగాల



షమీబేగం, ఎస్‌ఏ మ్యాథ్స్, ఎస్టీ జోసెఫ్ సీనియర్ విద్యానిలయం, కోదాడ



బొల్లె కవిత, ఎస్‌ఏ హిందీ, జెడ్పీహెచ్‌ఎస్ అమ్మవరం



సూర్యానారాయణ, ఎస్‌ఏ తెలుగు, జెడ్పీహెచ్‌ఎస్ మఠంపల్లి



కె.కృష్ణవేణి, ఎస్‌ఏ, జెడ్పీహెచ్‌ఎస్ రత్నవరం, నడిగూడెం



కె.శ్రీనివాసరావు, ఎస్‌ఏ మ్యాథ్స్, జెడ్పీహెచ్‌ఎస్ చిమిర్యాల, కోదాడ



సపావత్ స్వప్న, ఎస్‌ఏ పీఎస్, జెడ్పీహెచ్‌ఎస్ పాలకవీడు



షేక్ రెహానాబేగం, ఎస్‌ఏ ఇంగ్లిష్, జెడ్పీహెచ్‌ఎస్ రామాపురం



ఆర్.శ్రవణ్‌కుమార్, ఎస్‌ఏ బీఎస్, ఎంపీయూపీఎస్ రెడ్లకుంట



ఎం.స్వరూపరాణి, ఎస్‌ఏ హిందీ, జెడ్పీహెచ్‌ఎస్ కోదాడ



జి.రాంరెడ్డి, ఎస్‌ఏ పీఎస్, జెడ్పీహెచ్‌ఎస్ గడ్డిపల్లి



మహ్మద్‌అబ్దుల్ మువిన్, ఎస్‌ఏ హిందీ, జెడ్పీహెచ్‌ఎస్ కాపుగల్లు



ఎం.సందీప్‌కుమార్, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ పానుగోడు



ఎన్.అనసూయమ్మ, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ చింతలపాలెం



షేక్ పీర్‌సాహెబ్, టీజీటీ, టీజీఎంఎస్ కర్విరాల, నడిగూడెం

బి.సుజాత, ఎస్‌జీటీ ఎంపీపీఎస్ అమ్మవరం

ఇందిరాజ్యోతి, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ లింగగిరి

రణబోతు నర్సిరెడ్డి, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ బరాఖత్‌గూడెం

రణపంగు కనకతార, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ మూసీఒడ్డు సింగారం

పి.శ్రీధర్, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ పులగంబండతండా

వి.బాషరత్‌బాబు, ఎస్‌జీటీ, ఎంపీయూపీఎస్ జగన్నాథపురం

బొల్లి గోవిందరెడ్డి, జెడ్పీహెచ్‌ఎస్ గరిదేపల్లి